కృతజ్ఞత

ముళ్ళపూడి వెంకటరమణ

ముందు వేసవికాలంలో, ఒక రోజు రాత్రి, వెన్నెల పుష్కలంగా కాస్తోంది. పెదపంతులుగారి లోగిలి ముందు అరుబైట వేసిన తెల్లటి పక్కలమీద ఆ వెన్నెల విరగబడి నవ్వుతూ పొర్లాడింది.

వెండికొండ పరమేశ్వరుడివలె ఆ తెల్లటి పక్క వేసిన మంచంపైన సుబ్రహ్మణ్యం గారు ఉపవిష్టులయ్యారు. పక్క మంచంపైన పెదపంతులుగారు నభాభిముఖ వదనులై మందహాసంతో నీలి మాకాశాన వెలిగిపోతున్న చంద్రుణ్ణి చూస్తున్నారు. కొంచెం దూరంలో పెదరైతు బంగారయ్య గొంతుకిలా కూచుని పొలం సంగతులు చెప్తున్నాడు. అరుగుచివర దూరంగా నిల్చున్న పాలేరు ముళ్ళకర్ర పిడిమీద పెట్టుకున్న చేతిముణుకులమీద గడ్డం ఆనించి కబుర్లు ఆలకిస్తున్నాడు.

సుబ్రహ్మణ్యంగారి సతీమణి కామేశ్వరి, పెదపంతులుగారి భార్య సుందరమ్మ గుమ్మం మెట్లమీద కూర్చున్నారు. వాళ్ళ తలలో తురుముకున్న మల్లెపూల చెండ్లూ మరువం, పరిమళాలు గుబాళిస్తున్నాయి.

హఠాత్తుగా ఒక పెద్ద గావుకేక గాలిని బద్దలుచేస్తూ వినవచ్చింది. అందరూ ఉలికి పడ్డారు.

"ఆగరా! ఆగు! విశ్వాస ఘాతకుడా! సిగ్గులేదూ! ఆగు." అంటూ అరుస్తూ మహా వేగంతో పరిగెత్తుకొచ్చాడు వెర్రివెంకన్న. పంతులుగారి ఇంటి గుమ్మం ముందు కొచ్చే సరికి ఆగిపోయాడు వగురుస్తూ.

వెంకన్న నెత్తికి తలపాగా చుట్టాడు. ఒక నల్ల చింకికోటు తొడుక్కున్నాడు. గోచీ పెట్టుకున్నాడు. చేతులో చింతబరిక వుంది.

గభాలున వెంకన్న రోడ్డుమధ్య మఠ మేసుకుని కూచున్నాడు. ఎదురుగా అతని నీడ పడుతోంది. నీడతో చెప్పటం మొదలు పెట్టాడు, తన గోల—

"మాకావుటయ్యా! అదీ సంగతి. అప్పుడా గజేంద్రుడు పెట్టిన గోలకి, లక్ష్మీదేవితో చదరంగం ఆడుతున్న విష్ణుమూర్తి అదరిపడ్డాడు. చెవులు గింగిర్లెత్తిపోయాయి. అప్పుడేంచేశాడో తెలుసోయ్? సిరికిం జెప్పడు శంఖచక్ర యుగమున్ - ఆగాగు, అక్కడాగు. ఏవిటీ! మళ్లా అను ఆముక్క. సిరికిం జెప్పడూ? అవును. వాడిష్టం. మధ్య నీదేమిటోయ్! సిరికే కాదు, గిరిక్కూడా చెప్పడు. ఆఁ! చెప్పడు. వాడేం వాడి సొమ్ము తిన్నాడా ఏమన్నాను! అంచేత చెప్పడంటే చెప్పడోయ్. ఊఁ! తరవాత - శంఖ చక్ర యుగమున్ చేదోయి సంధింపడే పరివారమున్ జీరడు. ఆగాగు. అలా ఆగు. జీరడ మేవిఁటీ! ఎవర్ని జీరడం? పరివారాన్నే! హారి! ఎందుకురా! పాపం వాళ్ళు వెట్టిచాకిరీ చేసినందుకు జీరమంటావా? విశ్వాసం వున్నవాడెవడేనా ఆపని చేస్తాడా అంట! అసలు విష్ణుమూర్తెవరనుకున్నావ్. సాక్షాత్తు దేవుడు. అంచేత అతడు జీరతాడా? జీరడని తాత్పర్యం. ఎంత దేవుడైనా అతగాడికి విశ్వాసం ఉంది. మా నేస్తం కామోజీగాడికి విశ్వాసంలేదు. వాడు నాకు ద్రోహం చేశాడు. మోసంచేశాడు. నన్ను తన్నేడు. పదేళ్ళ స్నేహం మంటగలిపేశాడు దౌర్భాగ్యుడు. ఒరేయ్ కామోజీ! నువ్వు బాగుపడవ్. నీళ్ళు పుట్టవ్ రేయ్. ఆగు వస్తున్నా - అక్కడె అక్కడె ఆగు. నీకొక్కడూ..." అంటూ సే జింకని తరిమే పులివేగంతో ఎవర్నో తరుముకుంటూ పరిగెత్తుకుపోయాడు.

ఎవరికీ నవ్వురాలేదు - వెంకన్న వెర్రి వేదాంతానికి. ఎందుకో భయం వేసింది. అతని వాక్శుద్ధికీ, ఈ స్థితికీ సంబంధం అంతుపట్టలేదు. పెదపంతులుగారు కూడా ఎపుడూ అతన్ని చూడలేదు. అందరూ జాలిగా చూశారు పరిగెడుతున్న వెంకన్న వైపు.

దూరంగా నించున్న పాలేరు కొంచెం సందేహంగా నవ్వాడు. అందరూ వాడి వంక చూశారు. తుపుక్కున పక్కకి ఉమ్మి వేసి ఉషారుగా వాడికి తెలిసింది చెప్పబోయాడు. "యీడి పేరు యెర్రెంకడు బాబయ్యా. బ్యామ్మలాయ నేటండి. అయితే నేం. మతి సెడ్డది. దుళ్ళ సంతకాడ తూమీ్మద కూకుని ఓ పద్దేలు సదివేత్తాడు. ఓడినో అమ్మ అలి చేసి తిడతాడండి ఎవురాడో ఒరికీ తెల్దు. ఎర్రినంజకొడుకు. థూ!"

రైతు బంగారయ్య గసిరికొట్టాడు "ఛీ! యెదవా—యెదవా అని. నువ్వలాగుండేహే. పెద్దోరి ముంగల ఏటిరా ఆ మాటలు. ఎదవ నోటికొచ్చిందల్లా పెడపెడా ఓగేయడమే? చుద్దీబద్దం నేదు నోటికి. యెదవా యెదవాని"

"వాణ్ణి తిట్టకయ్యా. పాపం వాడికి తెలిసిందేదో చెప్పాడు తప్పేముందిలే" అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

పెదపంతులుగారు రావలిస్తూ తమ అభిప్రాయం వెళ్ళబుచ్చారు "పాపం...ఎవళ్ళో...బదిగి చెళ్ళవాళ్ళయి యుళ్ళాడు...హోయ్...స్నేహితు డెవడో...హుమ్మ...స్నేహితుడెవడో నమ్మించి ద్రోహం చేశాడు గావును. మతిపోయుంటుంది."

"అంతే మరి! స్నేహితులన్నాక ఆమాత్రం విశ్వాసం వుండద్దూ. సాయం చెయ్యా చెయ్యాలి. పొందా పొందాలి. పాలిచ్చి సాకిన ఎదుజొమ్మని పొడిచిన వెధవలు బాగుపడతారా అని" అన్నది కామేశ్వరమ్మగారు జనాంతికంగా.

సుందరమ్మ అందుకుంది. "మనిషన్నాక ఆమాత్రం బుద్ధుండద్దూ. కుక్కకుంది విశ్వాసం. ఛీ..."

"అంతేనండంతేనండి" అంటూ వంత పలికాడు బంగారయ్య.

సుబ్రహ్మణ్యంగారు తలగడా కిందనించి పొగాకు తీసి చుంపడం మొదలెట్టారు చుట్ట నిర్మాణానికి నాందిగా.

అందరూ ఏకగ్రీవంగా ఛీత్కరించిన ఈ మహద్విషయంతో తనకేం సంబంధం లేనట్లుగా, కేవలం చుట్ట చుట్టుకోడం ఒక్కటే జీవితపరమావధి అన్న ధోరణిలో తలవంచుకుని ఏతత్కార్య నిర్వహణైక లక్ష్య నిమగ్నులైవున్న సుబ్రహ్మణ్యంగారి మౌనం పంతులుగారికేం నచ్చలేదు. తక్కిన జనం, అంటే, యిద్దరు స్త్రీలూ, రైతూ, పాలేరూ కూడా యిదే అభిప్రాయంలో వున్నారని రూఢి చేసుకుని ఇంక వుండబట్టలేక అడిగేశాడు పంతులుగారు. "ఏమండి బావగారూ! మీరేమంటారు? నేనన్నది రైటేనా అని."

సావధానంగా వంచిన తల ఎత్తకుండా సుబ్రహ్మణ్యంగారు తిరుగు ప్రశ్న వేశారు "నువ్వనేది ఏమిటి అసలు?" అని.

"రెడ్డొచ్చి మొదలాడమన్నారట" అంది కామేశ్వరమ్మగారు నవ్వుతూ.

"రెడ్డి మొదటినించి యిక్కడే వున్నాడుగా! ఎటొచ్చీ అతని కర్థంకాలేదంతే. పోన్లే మొదటొస్తేనేం మధ్యనొస్తేనేం - రెడ్డి నాటకం చూడాలనుంటే మళ్ళీ ఆడచ్చుగా." అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

"మీ కవిత్వాలు నాకు రావు బాబూ. ప్రతిదానికీ సవాలక్ష చదువుతారు" అన్నదావిడ.

"పోన్లే. నీకు రాకపోయినా మన పంతులికొచ్చుటలే. ఏదో చెపుతున్నాడుగా. మానవుడూ, కృతజ్ఞతా, స్నేహం - అని..." అంటూ ఛలోక్తి విసిరారు సుబ్రహ్మణ్యంగారు, చుట్టంటిస్తూ.

పంతులు కోపం బుస్సుమంది "కవిత్వానికేముందండీ. ఉన్నమాట అన్నాను. మనిషన్నాక విశ్వాసం ఉండాలంటాను. వెధవది కుక్కకి ఉంది కదండీ కృతజ్ఞత!"

చిద్విలాసంగా పొగ వదలి, నెమ్మదిగా నోట్లో చుట్టతీసి, శ్రద్ధగా దాని కొడి దులిపారు సుబ్రహ్మణ్యంగారు. అర్ధనిమీలిత నేత్రులై పదిక్షణాలు మౌనంవహించారు. తరవాత తాపీగా జవాబిచ్చారు.

చూడు పంతులూ. మనుష్యుల బతుకులు సూత్రాలమీద నడవ్వు. నువ్వు నాకు మహోపకారం చేశావనుకో. నేను విశ్వాసం కొద్దీ నీకో వెయ్యి రూపాయిలు దొరికే ఛాన్సు ఇప్పించాను. నావల్ల నీకు డబ్బొచ్చిందన్న విశ్వాసంతో నువ్వు నాకు వంద రూపాయలిస్తావు. నా పరిస్థితులకొద్దీ "ఛా! వీడు నాకు వందే ఇచ్చాడు కృతఘ్నుడు." అంటాను నేను.

"చూశావా! వీడికి వంద కరుకులు దోసిట్లో పోస్తే అవి పుచ్చుకుని నన్ను తిడుతున్నాడు" అంటావు నువ్వు. నా దృష్టిలో నీకు విశ్వాసం లేదు. నీ దృష్టిలో నాకు విశ్వాసం లేదు. ఇలాంటివి ఇదమిద్ధమని చెప్పలేం.

"నిబద్ధేనండి ఆ ముక్క" అన్నాడు బంగారయ్య.

పంతులుగారు ఆలోచనలో పడ్డారు.

"కథ చెప్తారు విను సుందరమ్మా" అంది కామేశ్వరమ్మగారు నవ్వుతూ.

సుబ్రహ్మణ్యంగారు మందరస్థాయిలో ప్రవచించారు.

"నీ కళ్ళఎదట మంచివాడు అపరిష్టపాలై అడుక్కుతింటూంటే - ఒకొక్కసారి నువ్వే ఆ మంచివాడవయితే నీకీ కృతజ్ఞతలో నమ్మకం పోతుంది. మా వూళ్ళో సింగారం, దీక్షితులూ యాభైఏళ్ళనించి స్నేహితులు. సింగారం పెంపుడు కుక్క విశ్వాసం లేకుండా ఆ స్నేహితులమధ్య అపోహలు కల్పించింది. మరి అన్నేళ్ళ స్నేహం ఏ గంగలో కలిసిందో కానీ ఇద్దరూ ఇపుడు పరమశత్రువులు. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వాడు వెధవంటాడు సింగారం. సింగారం వెధవన్నర అంటాడు దీక్షితులు.

చూడు పంతులూ ఇలాంటివి చూస్తే కృతజ్ఞతనే మాటలో అర్థం కనిపించదు. స్వార్థం కనిపిస్తుంది. దానికోసం వెతికడం కన్నా ఆంధ్రుల్లో ఐకమత్యం సాధించడం సులభమేమో అనిపిస్తుంది నవ్వకు. సింగారం కథవింటే నువ్వల్లా నవ్వవ్. చెప్తాను విను. చిన్నదేలే. ఈ చుట్టయ్యేలోగా పూర్తి చేస్తా."

(సుబ్రహ్మణ్యోవ ఉవాచ । ఇతి కథా ప్రారంభః)

"అనగనగా మీకు తెలీని ఊళ్ళో, ముత్యాలమ్మ గుడి వీధిలో దీక్షితులని ఒక సద్బ్రాహ్మణుడుండేవాడు. సంత బజారులో జవహర్లాలు కాఫీహోటలు పొరుగున సింగారం అనే వణిగ్వరుడుండేవాడు. పరమ నిష్ఠాగరిష్ఠులు, బహుశ్రుతులు, పరేంగితజ్ఞులు అని పేరందిన సద్వంశంలో జన్మించాడు దీక్షితులు. దిట్టమైన కోమటింట అవతరించాడు సింగారం. సింగారం బట్టల వర్తకం చేసేవాడు. దీక్షితులు తాత పువ్వులమ్మినవాడు, సింగారంతాత కట్టెలు అమ్మేవాడు. ఇపుడు దీక్షితులు కట్టెలమ్ముతున్నాడు. సింగారం పువ్వులు విరజిమ్మగల స్తోమత సంపాదించాడు

"ఈ కథకి నాంది ఏమిటంటే ఈబ్రాహ్మడికీ, ఆ కోమటికీ పొత్తు కుదరటం. ఇందులో ఒక విచిత్రం ఉంది. వాళ్ళ పొత్తు పోట్లాటతో ప్రారంభమయింది. నేనూ దీక్షితులూ గోచీలు పెట్టుకుని గోలీలాడుకుంటున్నాం ఒకరోజు మధ్యాహ్నం. మాకు పదేళ్లుంటాయేమో అప్పుడు. సింగారం నా కొక్కడిగా తెలుసు. ఎక్కడ్నించో వచ్చి, నుంచుని మా ఆట చూస్తున్నాడు. బొడ్డుకిందకి చెడ్డీ కట్టుకుని, బొజ్జ

ప్రొహిబిషన్‌కి పూర్వం

అది ఒక పెద్దహోటల్. ఇద్దరు తాగుబోతులు లోపలికి వచ్చివాళ్ళకేం కావాలో చెప్పటానికి. చాలాసేపు తంటాలు పడ్డారు వాళ్ళలో ఒకడు చివరికి ఎల్లాగో ఓపిక తెచ్చుకొని "మాకూ... రెండు... గదులున్న ...మంచంకావాలి...అని అనగలిగాడు.

హోటల్‌గుమస్తా అందుకొని "ఓ, అదా! రెండు మంచాలున్న గది కావాలా మీకు" అన్నాడు.

కొద్దిక్షణాలు గడిచాక వాళ్ళిద్దరూ రెండుమంచాలు పట్టే ఒకగదిలో, ఒకేమంచం మీదపడుకొని వున్నారు.

"ఒరేయ్ సాంబీ! నా పక్కమీద ఎవడో వున్నాడ్రా" అన్నాడు పరంధామయ్య.

"ఓస్! నీపక్కమీదే కాదు లేవోయ్! నా పక్కమీదా ఎవడో పడుకొనివున్నాడు."

"సిగ్గులేక ఆ మాట నాకు చెప్పతున్నావా? ఈడ్చిపెట్టి వాణ్ణి ఒక్కటి తన్నరా"

కొద్ది నిమిషాలపాటు ఆ గదిలోనుంచీ ఢెఢీ ఢెఢీ మని తన్నులు వినిపించాయి.

"అరేయ్ పరంధామం! నా పక్కలోవాడిపీడ వదిలిందిరా"

"నా పక్కలో వాడెవడో వుద్దండుడురా! నన్నే తరిమేశాడు."

"అలాగా! పోతే పోయిందిలే - నువ్వు యిలా వచ్చి నా పక్కలో పడుకో!"

★ కృతజ్ఞత ★

కైట పడేసుకుని, బండబ్బాయిలా ఉండే వాడు సింగారం. ఆవేళ బెల్లపు జీడి తింటున్నాడు.

"దీక్షితులు ఆట ఆపి వాడి వంక చూశాడు. జీడి చూడగానే నోరూరింది. మట్టిచేతులు పిర్రలకి తుడుచుకుంటూ, సింగారందగ్గర కెళ్ళాడు. ఎగా దిగా చూశాడు. నిర్లక్ష్యంగా జీడి చీకుతున్నాడు సింగారం.

"ఈ చెడ్డీ నీదిగాదు" అన్నాడు దీక్షితులు.

'నాదే' అన్నాడు సింగారం శ్రద్ధగా జీడిని చూస్తూ.

"'నీదికాదు. మా తమ్ముడిది'

"'కాదు నాదే. మాకు తమ్ముడులేడు'

"'అయితే నీ చిన్నప్పటిది'

"'పోన్లే. నా యిష్టం' అన్నాడు సింగారం. కొంచెం అవతలగా నించున్న అంబోతుని చూస్తూ.

"దీక్షితులి కింక ఏం చెప్పాలో తోచలేదు. సింగారం, జేబులోంచి యింకో జీడి తీసి నావేపు చూశాడు.

'జీడి కావాల్రా సుబ్బులూ'

'అక్కర్లేదు. కానీ నీ యిష్టం. ఇస్తే ఇయ్యి' అంటూనే జీడి అందుకున్నాను నేను. దీక్షితులికి మరీ నోరూరింది—

'జీళ్ళు బాగుంటాయి' అన్నాడు గుడ్లు మిటకరించి.

"సరే అప్పుడు సింగారం యింకో జీడి తీసి, 'నీక్కూడా జీడి కావాలా?' అన్నాడు.

'అవున'ని తల పంకించాడు దీక్షితులు.

జీళ్ళు తింటూ గోళీకాయలాట సాగించాం. సింగారం నుంచుని ఆట చూస్తున్నాడు. దీక్షితులి గోళీకాయ ఒకసారి సింగారం కాలిదగ్గరకొచ్చి ఆగింది. చిరునవ్వుతో చిద్విలాసంగా ఆ గోళీని కాల్తో తన్నాడు సింగారం.

ఆట మధ్యలో చెడినందుకు దీక్షితులికి ఒళ్ళు మండిపోయింది. పిడికిళ్ళు బిగించి సింగారంమీద కెళ్ళాడు. "ఎవడ్రా నిన్ను తన్నమన్నది-పెద్ద పానకంలో పుడకలాగ" అన్నాడు.

సింగారం వెకిలిగా యికిలించాడు నా వంక చూసి. "నేను జీడిపెట్టాగా-ఆమాత్రం గోళీ తంతే ఏం?" అన్నాడు.

'పోన్లేరా దీక్షితులూ ఒదిలెయ్. జీడి పెట్టాడుగా' అన్నా నేను. దీక్షితులు వదిలేశాడు. 'జీడి పెట్టావుగానీ - లేపోతేనా' అంటూ మాపుడువేలుతో సింగారం బొజ్జమీద పొడిచాడు. ఆట ఆడేశాం.

ఇళ్ళకి వెళ్ళే సందర్భంలో దీక్షితులు గండ్రు పిల్లిలా మొహంపెట్టి వీడ్కోలు చెప్పాడు. సింగారం రెండడుగులు వేసి కొండముచ్చులా మొహంపెట్టి - 'హుః!' అన్నాడు.

కానీ ఆ సాయంత్రం పది జీడి కడ్డీలు తెచ్చాడు సింగారం వాళ్ల నాన్నకి తెలీకుండా. స్వయంగా దీక్షితుల్ని పలకరించి వియ్యపురాలి జీళ్ళూ బెల్లపుజీళ్ళూ కూడా ఇచ్చాడు: చీకటి పడేసరికి ఇద్దరూ జెట్టాపట్టాలేసుకుని తిరిగారు. చూశావ్రా పంతులూ - పదోవీట వాళ్ళకి పొత్తు కుదిరింది. రోజురోజుకీ వాళ్ళ స్నేహం దృఢతరమైంది. కలిసి ఆడుకున్నారు. కలిసి చదువుకున్నారు. కష్టం సుఖం చెప్పుకున్నారు. దరిమిలాను వాళ్లు పెద్దవాళ్లయారు. ఈవిధంగా యిద్దరూ కలిసి నాలుగు పుష్కరాలు చూశారు. ఊళ్ళోవాళ్ళకెంతో చిత్రంగా వుండేది వాళ్ల స్నేహం. దీక్షితులు బీదవాడయినా నోరువిప్పి సింగారాన్ని ఏనాడూ కానీ అడగలేదు. సింగారం కూడా - కావాలా అని అడగడు. తనే తెలుసుకుని డబ్బా దస్కమో సంభారాలో పంపేవాడు ఇంటికి.

"దీక్షితులికి పిత్రుదత్తమైన లోగిలొకటి మిగిలింది. అదివినా పొలం గిలం లేదు. ఆ యింటి వెనకున్న దొసెటి పెరట్లోనూ దోసకాయలో పొట్లకాయలో కాపించి సంతకి పంపేవాడు. పోతే ఏదో అచ్చెన్నా బుచ్చెన్నా పోట్లాడుకుంటే వాళ్ళ మధ్య దూరి తగవు తీర్చి అయిదో పదో తెచ్చుకునేవాడు. అదీ ఇదీ లేపోతే రామమందిరంలో కూర్చుని చాదరికీ నాయుడికీ సలహాలు చెప్పేవాడు. సాయంత్రం మటుకు

సింగారం, గుడివేపు రాగానే, ఇద్దరూ కలిసి పొలాలవైపు పోయి, లోకాభిరామాయణం మాట్లాడుకునేవారు. సింగారాన్ని ఆకర్షించినది దీక్షితులి ఋజువర్తనా, సౌజన్యతానూ. ఊళ్లో వాళ్లుకూడా ఇందుకే అతన్ని గౌరవించేవారు. అతని మాట పాటించేవారు. ఈవిధంగా విశృంఖలంగా సాగింది వాళ్ళ స్నేహం. ఊళ్లోవాళ్ళకెంతో చిత్రంగావుండేది వీళ్ల ధోరణి... చూశావూ పంతులూ, ఇద్దరూ, వేష భాషలూ మన స్తత్వాలూ, ఆఖరికి పెళ్లాలూ కూడా రోజురోజుకీ మార్చేస్తున్న ఈ పాడురోజుల్లో వీళ్ళు కేవలం, యింత పవిత్రమంగా, బొత్తిగా ఇంత కల్తీలేని ప్రేమతో స్నేహితుల్ని మార్చుకోకుండా బతుకుతున్నారంటే చిత్రంగాదూ! ఎంత స్నేహమయినా, దానమ్మకడుపు బంగారం గానూ, మరీ బొత్తిగా అన్నాళ్ళా! పల్లెత్తు పొల్లు మాటకూడా వాళ్ళ నోటంట దొల్లలేదంటే నమ్మ బంగారయ్యా."

"మంచోళ్ల నోట మంచిమాట రాక యింకేటొస్తదండి బాబయ్యా" అన్నాడు బంగారయ్య చతికిలబడుతూ.

"ఎందుకు రాదయ్యా? మనిషిలో ఉండే చిత్రమే అది. మంచీ చెడూ కలిస్తేనే మనిషి - ఏడురంగులు కలిస్తే తెలుపయినట్లు. 'అనగనగా ఓ రాజూ రాణీ ఉండేవారూ - వాళ్ళకి కొడుకూ కూతురూ పుట్టారూ - రాజ్యం సుభిక్షంగా వుండేదీ - రోజులు హాయిగా, వెళ్లేవి - కానీ యిలా వుండగా ఒకనాడేమయిందంటే—' ఆ వటాలిని ఎన్ని వేల కథలు చెప్పుకుంటామయ్యా! అదంతే! భగవద్విలాసమే అంత! ఏదో ఓనాడేదో పోటీ జరుగుతుంది. చిన్న అపశ్రుతి పలుకుతుంది ఆ జీవితమనే వీణమీద. ఒక్కొకసారి ఆ అపశ్రుతి దిద్దటం జరిగి పాట సాఫీగా సాగిపోతుంది. కానీ—ఏది చూశావూ - కానీ ఒక్కొసారి ఆ అపశ్రుతి దిద్దటంలో తీగ తుప్పుక్కున తెగి వూరుకుంటుంది. అపుడా వీణ వాయించే ఆసామీకి చిరాకేసి, వీణమీద కోపంవచ్చి, దాన్ని తోసేస్తే వీణ భగ్నమే అవుతుంది. అయినా ఇదంతా మనకెందుకులే - ఏదో కవులూ గట్రా పుస్తకాల్లో రాసుకేడిచేది - కథ కానిద్దాం... ఒరేయ్ పాలేరబ్బాయ్ - నీ పేరేమిటో గానీ-అలా, ఎంతసేపు నించుంటావ్ - కూచో కూచో - అఁ! చెప్పవయ్యా - ఆ విధంగా రోజులు సాఫీగా, జరిగిపోతున్నాయి. ఒకరోజు పొద్దున్నే దీక్షితులు వంటింట్లో కూచుని, కూర తరగడం యీపేటా పెళ్లానికి వంట సాయం చేస్తున్నాడు. బయటనించి కేక వినబడింది. దీక్షితులిభార్యవెళ్ళి తలుపు తీసింది. ఆ వచ్చిన మనిషి సరాసరి వంటింట్లో జొరబడి పోయాడు.

"ఏవుండోయ్. దీచ్చితులు గోరూ - చింగారంగోరు తమర్ని వున్నపళంగా లగేసుకు రమ్మన్నారు." అన్నాడు.

'ఏమిట్రా కథా?' అన్నాడు దీక్షితులు ఆశ్చర్యంగా. 'సింగారం ఎన్నడూ ఈ విధంగా యింటికి కవురంపలేదు. దీక్షితులు భార్యకి తమ స్నేహం రుచించదని అతనికి బాగా తెలుసు. అసలే ఆవిడ గయ్యాళి. కాకి నలుపంటే కాదు తెలుపనే రకం.

ఈ కబురు వినగానే ఆవిడ గంయ్యిమంది "అయ్యో హయ్యో నీకేం పోయే కాలంవచ్చిందిరా అంటవెధవా - శూద్రాడి వలా వంటింటిమీదికొచ్చిపడిపోతేఎలాగా! నా మడి మంటిగడ్డలైనట్టే వుంది. నవ్వుతావేమిట్రా నీనవ్వు నవ్వేట కలవా. ముండవ తలకి నడువు రాలుగాయి వెధవాఅని. అన్నా! మరీ బరితెగించి పోయారమ్మా!"

కబురు తెచ్చిన తొందర్లో సరాసరి వంటింట్లోకొచ్చేసిన వీసిరయ్య నవ్వుకుంటూనే వీధి గుమ్మంలో కెళ్ళాడు. వాడికీ ధోరణి బాగా అలవాటే.

కంద దుంపల చెక్కు తీసి చెయ్యి కడుక్కొస్తున్న దీక్షితులిగారిమీదికి తిరిగిందావిడ విసురు. "ఇంకేం - దయచెయ్యండి దర్బారుకి. జోడు గుర్రాలబండి బయట కాసుక్కుందిగావును. వెళ్లండి. వంటా వార్పూ ఆఖరికి కూర తరగడంకూడా నేనే చేసుకేడుస్తాను. రవ్వంత జాలిలేదు కదా మనిషికి." అంటూనే దీక్షితులికంటిముందరే ఆవిడ పెద్దపెద్ద అంగలేస్తూ వాకిట్లోకి బయల్దేరింది.

దీక్షితులు గోచీ సవిరించుకుంటూ ఆవిడ వెనకాలే వచ్చాడు. "అవునే! ఒసే! నువ్వుండవే. నే కనుక్కుంటాగా ఏమిటో. ఏమిట్రా అసిరయ్యా? ఏమిట్రా సంగతి? సరిగ్గా చెప్పివేడు." అన్నాడు.

"ఏవేంటి బాబుగోరూ! బోలెడుండది. నిన్నరేత్రి చింగారంగోరు మామూలుగానే బువ్వ తిని తొంగున్నారంట. మూడు జాముల పుడు కామోసు - ఏడు కొండల యెంకటేశురులోరు ఆపడాన్న కల్లో కొపడి ముదరయ్యగోర్ని యీడ్చి చెంపకాయ కొట్టారంటండి. ఆకొడ్నించి 'ఎదవా నీకు బుద్ధుందా? నా కొండకొత్తానని మొక్కుకున్నావుగందా. ఎగదొబ్బుదామని ఎత్తేసావుగానీ సంపేత్తాకబడ్డార్. ఇపుడు సెగిచి నాకూడా రారా' అంటూ జబ్బ గట్టిగా ఒట్టుకుని నిల్దీసినారంటండి. అయ్యగోరు పెద్ద పెద్ద కేకలేసి ఎంటనే తెలివితెచ్చుకుని, మమ్మల్నందర్నీ లేపి కలసొప్పి, ఎంటనే కాళ్ళూ మొగం కడుక్కుని రేపే కొండ కొత్తానని సామికి దణ్ణవెట్టారండి. పొద్దు పొడిచేవరకూ మా కోరికీ కంటిమీద కునుకు నేదండి. ఆ ఎంకన్నమాత్తేం గురించి ఊసులాడుకుంటూ కూకున్నామండి. అదీ సంగతి-అయ్యగోరు ఇయ్యాల్నే ఉప్పుడు కొండకి బయల్దేరినారండి మిమ్మల్నోసారి కేకేసుకు రమ్మన్నారండి. అంతా అరిజంటు." అంటూ ఒగిర్చి, "అమ్మ కూసిని మంచీలొయ్యండి. చల్లని తల్లి." అన్నాడు అసిరయ్య

"దీక్షితులుభార్య పూర్తిగా చల్లబడిపోయింది. "పరగడుపున మంచినీళ్లేమిట్రా వెర్రివెధవా" అంటూ లోపలికివెళ్లి అన్నం వార్చిన వేడిగంజిలో కొంచెం ఉప్పూ మజ్జిగా వేసి తెచ్చింది. ఈలోగా దీక్షితులు నీర్కావిపంచె కట్టి, విభూది తీర్చిదిద్ది, అంగవస్త్రం కప్పుకుని, పంచాంగం చంక

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా విలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోష్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోష్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

★ కృతజ్ఞత ★

పెట్టుకుని కిర్రుచెప్పులు తొడిగి బయలు దేరాడు సింగారం ఇంటికి.

“ఏకాఎకిని సింగారం ఇంటికి చేరేసరికి, గుమ్మంలో రెండెడ్లబండి పూన్చి సిద్ధంగా ఉంది సామాన్లు సద్దేశారు బండిలో. సింగారం, అతని పెళ్ళాం, ఆవిడ ముసలితల్లి ముగ్గురూ పసుపుబట్టలు కట్టుకున్నారు. సింగారం పట్టెవర్ధనాలు తీర్చి దిద్దాడు.



లక్స్ టాయ్‌లెట్ సబ్బు
శరీరమంత సౌందర్యముగానుండుటకు

సౌందర్య విషయమై పెద్ద సమాచారము ఇదిగో! ఇప్పుడు స్నానమునకు వీలుగా ప్రత్యేక సైజులో శుద్ధమైనటువంటియు, తెల్లనైనటువంటియునైన లక్స్ టాయ్‌లెట్ సబ్బును మీరు కొనగలరు! సినీమా తారలు ఎల్లప్పుడు వాడే సువాసన సబ్బే అది—సిల్కువలె మెత్తని నురగతోగూడుకొన్నటువంటియు, ఆకర్షకమైన సువాసనతోగూడుకొన్నటువంటియునైనదే అది! పెద్ద సైజులోనున్న లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఇప్పుడే తెచ్చుకొనండి!

మిక్కిలి తెల్లనైనది, మిక్కిలి శుద్ధమైనది, మిక్కిలి సువాసనైనది

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 424-X52 TL

దుకాణం నౌకరు గుమ్మంలో నించున్నాడు చేతులు కట్టుకుని. ఇరుగూ పొరుగులు సింగారం భార్యచేతికి వాళ్లవాళ్ల మొక్కుబడులూ అదీ తెచ్చిస్తున్నారు. కొందరు తిరపతి వడలూ పటికబెల్లం తెమ్మని డబ్బు లిస్తున్నారు.

"దీక్షితులిని చూడగానే సింగారం పరమానందభరితుడు అయిపోయాడు. 'రావయ్యా! రా! నీకోసమే ఆగాను. ముహూర్తం మించిపోతోంది. రైలుకి వేళయిపోతోంది. మరేం లేదు. నీతో ఒక్క - ముక్క. ఒక - విన్నపం - ఒక్క ప్రార్థన చెప్పుకోవాలి. రెండు ముక్కల్లో చెప్పేస్తా. నా గదిలోకి రా...ఒరేయ్! అసిరా సామాన్లన్నీ బండిలో పెట్టార్రా. పెరటి తలుపులూ అవీ కూడా చూసిరా." అని హెచ్చరిస్తూ దీక్షితులు చెయ్యి పట్టుకుని లోపలికి పిలుచుకు వెళ్ళాడు.

లోపల దీక్షితులిని కుర్చీలో కూచోపెట్టి మొదట రాత్రి తనకి వచ్చిన కల వైనం తెలియచెప్పి, ప్రయాణంసంగతి వివరించాడు.

'సరే ఇంక అసలు సంగతి చెప్పవయ్యా' అన్నాడు దీక్షితులు.

సింగారం తటాలున దీక్షితులు రెండు చేతుల్నీ పట్టుకున్నాడు. "దీక్షితులూ! ఇవి చేతులుకావు కాళ్లు అనుకో. మన వితైవిళ్ల స్నేహం గుర్తుకు తెచ్చుకో. నేను నీకు చేసిన ఉపకారాలు అన్నిటికీ బదులుగా ఇవాళ నువ్వు నాకు ఒక్క సాయం చెయ్యాలని నా ప్రార్థన. ఆ సహాయం చేస్తావనే నమ్మకంతోనే నేను నీకు ఈ జేబు గడియారం బహుమానం చేస్తున్నా. నీకు ఎప్పటినుంచో దానిమీద మనసుందని నాకు తెలుసు. ఇదేకాదు. నేను తిరిగి వచ్చేవరకూ - మాయింటి పాడి ఆవు మాలక్ష్మిని తోలుకెళ్ళి, పాడి కమ్మగా భోంచెయ్యి, మేత పాలేరుతెచ్చి పెడతాడు. మన స్నేహం అంతా..." అంటూ మళ్ళా మొదలుపెట్టాడు.

దీక్షితులు ఉబ్బి తబ్బిబ్బులయిపోయాడు- సింగారం ప్రేమకి. అతనికి కూడా ప్రేమ పెల్లుబికింది. "సింగారం! చెప్పరాదుటోయ్! నీకన్న నా క్కావలసినవాళ్లు ఎవరున్నారు చెప్పు? నీమాట నేను త్రోసిరాజంటానా...నాప్రాణం అర్పించినా నీ ఋణం తీర్చుకోగలనోయ్!... చెప్పు సంగతి" అన్నాడు.

సింగారం కంట నీరెట్టుకున్నాడు "నాకు తెలుసు దీక్షితులూ. మన స్నేహం వృథా కాదని. నాకు తెలుసు. కాని ఈపని కష్టమైనది. ఇది నువ్వే చెయ్యగలవు. నువ్వే చెయ్యాలి. వాగ్దానం చెయ్యి." అన్నాడు.

దీక్షితులికి ఓర్పు తగ్గిపోయింది. ఆరాటం ఎక్కువైంది. గాయత్రి సాక్షిగా చేస్తాను అని ప్రమాణం చేశాడు. అయినా సింగారం ఉపోద్ఘాతం పునః పునః వర్ణించాడు. "చంపకు చెప్పవయ్యా. నే చేస్తానన్నాగా" అన్నాడు దీక్షితులు.

సింగారం రెండు క్షణాలు ఆగి, నిశ్చలంగా దీక్షితులి కళ్ళలోకి పరీక్షగా చూసి చెప్పేశాడు. "ఏం లేదు. నేను తిరపతినించి తిరిగి వచ్చేవరకూ నా ప్రాణతుల్యమూ, నా బిడ్డవంటిదీ అయిన "టైగర్"ని నీకళ్లలో వత్తులు పెట్టుకు కాపాడాలి. ఈ భూప్రపంచంలో నా పరోక్షాన దాన్ని పాలించి రక్షించేవాళ్లు నువ్వుతప్ప ఇంకెవ్వరూ లేరు. టైగర్ ఎంతో పెంకిది. కొస్త అజాగ్రత్తగా ఉంటే అది ఓఘాయిత్యప్పనులు చేసి ప్రాణంమీదకి దెచ్చుకుంటుంది. నీకు తెలీందేముంది" అన్నాడు.

దీక్షితులికి మతిపోయింది. తల గిఱ్ఱున తిరిగింది."

కథ వింటున్న జనం పెళ్లున నవ్వారు. "పీడిల్లు బంగారంగానూ. ఇదిటయ్యా వీడు అడిగింది?-ఇంత గొడవా చేస్తే?" అన్నాడు పంతులుగారు.

"అదిగో సరిగ్గా ఆ ముక్కే దీక్షితులు అనుకున్నాడు - సింగారం కోరిక వినగానే. అతనికి ప్రాణం ఉసూరుమనిపించింది. అవమానించబడ్డట్లయింది. సింగారం కోరబోయేది అదెంత పెద్దకోరికో అని అంచనాలు వేసుకున్నాడు. శిబి దధీచి బలి కర్ణుడూ మొదలయినవాళ్లకు మల్లె తనుకూడా మహాత్యాగం చేసే అవకాశం లభిస్తుందని ఉవ్విళ్ళూరిపోయాడు. చివరకి "కుక్కని పెంచు వెధవాయా!" అని అతను అడిగేసరికి దీక్షితుల ముఖం పాలిపోయింది. నోట మాటరాలేదు. కళ్లు తేలేశాడు.

దీక్షితులు జావగారిపోయినవిధం చూసి, సింగారం శతవిధాల కంగారుపడి, గబాగబా దీక్షితుల్ని అపార్థం చేసోకడానికి ఉపక్రమించాడు - "హా! మిత్రమా, ఈ ముద్దు చెల్లింపవా" అంటూ.

దీక్షితులు బుద్ధిమంతుడు. పరేంగితజ్ఞుడు. అందువల్ల తత్క్షణం చిరునవ్వుతో సింగారాన్ని నూరడించాడు. "నీ యిల్లు బంగారంగానూ ఇదిటయ్యా నువ్వడిగింది!" ఏం పెద్దకోరికో అనుకున్నాను. చేస్తాను గానీ నామాట కొంచెం విను. ఈ కుక్కని ప్రేమించేవాళ్లు యీ లోకంలో నువ్వు తప్ప, నేను మినహా, ఇంకెవ్వరూ లేరు

★ కృతజ్ఞత ★

దీన్ని చూస్తే మండిపడేవాళ్ళలో మొదటిది నా పెళ్ళాం. బద్ధవైరం వాళ్ళిద్దరికీ. ఇపుడు నేను యీ 'టైగర్'ని వెంటేసుకెడ్తే నాకు మా యింటో తీర్థంచుక్క పుట్టదు. కానీ సింగారం - నీ కోరిక నేను తప్పకుండా చెల్లిస్తాను. ఒకేమాట, ఒకే పత్ని - ఒకే బాణం అన్నారు. అదీగాక శత్రుని మిత్రుడు నీకు శత్రువైనట్లే మిత్రుని మిత్రుడు నీకు మిత్రుడే అనికూడా అన్నారు సింగారం - ధైర్యంగా వుండు. టైగర్‌ని నేను కాపాడ్తాను. నువు మాత్రం తొరగారా. అంతవరకూ నేను నిద్రాహారాల్లేకుండా దీన్ని కనిపెట్టుకునుంటా. నువ్వు నిశ్చింతగా పోయిరా" అంటూ దీర్ఘోపన్యాసం చేశాడు.

కృతజ్ఞతా, జేబు గడియారం, టైగర్, దాంతోపాటు తన హృదయం అప్పగించాడు సింగారం, దీక్షితులికి. ఇద్దరూ గుమ్మంలోకొచ్చారు. దీక్షితులి కింక అక్కడుండానికి మనసొప్పలేదు. టైగర్ నెలా కాపాడాలో మళ్లామళ్లా చెపుతూ సందుమొగ దాకా వెళ్ళాడు సింగారం.

"సరే నేవుంటా సింగారం - క్షేమాన పోయి, లాభానరా ఏడుకొండలవాడికి నా దండాలందచెయ్యి" అన్నాడు దీక్షితులు.

దమయంతిని విడిపోయే నలుడిలాగా, చంటిపిల్లని పొరిగింటావిడకి అప్పగించి సినిమాకెడుతున్న తొలిచూలు బాలింతరాల్లాగా తిరిగి తిరిగి టైగర్ వంక చూస్తూ సింగారం బరువెక్కినగుండెల్తో తన యింటి ముందున్న బండివేపెళ్లాడు - చెమ్మగిల్లిన కళ్లని తుడుచుకుంటూ.

దీక్షితులు టైగర్‌ని తీసుకుని యింటివేపు బయల్దేరాడు. ఇక దీక్షితులి జీవితంలో దుర్దశ ప్రారంభించిందయ్యా. ఇంటికి నడుస్తున్నాడుకానీ మనస్సు పరిపరివిధాల పోయింది. టైగర్ కూడా శాయశక్తులా అతన్ని పరిపరివిధాలుగా లాగుతోంది. అడ్డమైన ప్రతి ఊర కుక్కనీ పలకరించడం, ఆ తరువాత కంయ్ బొంయ్‌మని తాండవమాడిపోవడం. దీక్షితులు దాన్ని అదుపుచెయ్యలేక తిప్పలు పడడం - ఈ భాగోతంచూసి జనం విరగబడి నవ్వడం. ఇంకోటి చూశావూ - ఆ ఊరకుక్కలున్నాయే అవి లోకువ కట్టేశాయి 'టైగర్'ని దీక్షితులు ఎలాగా వదలడూ అన్న ధీమాతో అవి మరీ పేట్రేగిపోయి బంధు మిత్ర బలగంతో సహా మొరుగుతూ పదిగజాలదూరంలో వెంబడించాయి. ఒక చిన్నసైజు రాజాగారూ పరివారమూ ఊరేగినంత వైభవంగా జరిగింది ఆదృశ్యం.

నాలుగు వీధులూ తిరిగేసరికి కుక్కలూ, జనంకూడా విసుగెత్తి ఎవరిపనులమీద వాళ్లు వెళ్ళిపోయారు. మొత్తానికి దీక్షితులు కొండకి చేరేసరికి గుడ్లు గూట్లోకొచ్చాయంటేనమ్ము.

'హరిశ్చంద్రుడంతటివాడికి కష్టాలొచ్చాయి. వసుదేవుడు స్వయంగా గాడిద కాళ్లుపట్టుకొన్నాడు. దీక్షితులూ, సింగారం పట్ల ప్రేమకొద్దీ, మిత్రధర్మం దృష్ట్యా ఓ పాడుకుక్కని పట్టుకుని ఊరేగాడు' అని తన్నుతనే ఓదార్చుకుంటూ ఇల్లు చేరాడు దీక్షితులు.

ఆసరికే దీక్షితులుభార్యకి, ఊళ్లో ప్రజ, అంచీలమీద కబురందించేశారు - దీక్షితులుగారు ఊరకుక్కలవెంట ఊరేగుతున్నారని.

తెనాలిరామకృష్ణుడు పాలూ పెరుగూ కలిపి జమిలిగా తాగిపారేసిన సందర్భంలో కోపంవచ్చి కాళిక పెట్టినపోజుని తలదన్నే పోజులో, రౌద్రస్వరూపిణియై గుమ్మంలో నుంచుంది దీక్షితులు భార్య.

రాగానే పతిదేవుడికి స్వాగతం చెప్పింది "అయ్యో! హాయ్యో! నా బ్రాహ్మణీకం బొగ్గులవా! ఈ పాడుకుక్క మీ కెక్కడ దాపరించిందండీ. ఇదేం బుద్ధొచ్చిపడిందండి మీకూ హవ్వ! ఎవరన్నా చూస్తే చెప్పుతీసి కొట్టి మరీ వెళేస్తారండీ. ఆ వెధవ చెప్పా - మీరు దాన్ని తేనూనా!"

దీక్షితులు అనుకున్నంతా అయింది. కానీ రోటిలో తలదూర్చి రోకటి పోటుకి వెరవనేల? ఆవటాఅని ధైర్యం చిక్కబట్టుకుని కొద్దిగా సకిలించి యేదో చెప్తూ మెట్లెక్కబోయాడు.

సరిగా సమయంచూసి ఆ యొక్క టైగర్ విజృంభించింది ఆవిడమీదికి బొంయ్ మంటూ.

దీక్షితులు గొలుసు బిగించిపట్టి కిందికి దిగిపోయాడు.

ఆవిడ ఈమాటు భర్తమీదా టైగర్ మీదా కూడా ద్విగుణీకృతమైన కోపంతో దుమ్మెత్తిపోసింది. "ఆ వల్లకాట్లో కుక్కని వాడి ఎదాన కొట్టిరండి. నేను మాలకూడు తినలేను. కాదు కావాలీ అంటే అదీ మీరూ ఈ ఇంట్లో కాపురం చెయ్యండి. నేను మా అన్నయ్యగారింటి కెళ్లిపోతాను." అంటూనే ఏడుస్తూ భళ్ళున తలుపుమూసి లోపలికి పోయింది. ఇంతసేపూ మొరుగుతున్న టైగరు, ఆపి, మెట్లమీద పడుకుని విశ్రాంతి తీసుకోడానికి ఉపక్రమించింది.

దీక్షితులికి కంటనీరు తిరిగింది. ఊసూరుమంటూ దానిపక్కనే కూర్చున్నాడు.

పదిగంటలైంది. ఆకలివేసింది. ఇంటో కెళ్ళే దోవ కనపడటం లేదు.

"ఛీ— ఈ వెధవకుక్క ..." అనుకుంటూనే నాలిక కరుచుకున్నాడు. తుళ్ళిపడ్డాడు. టైగర్ ఏదీ? తను పరాగ్గావుంటే తప్పించుకుపోయింది. లేచి అటూ ఇటూ చూశాడు. పెరటివేపు వెళ్ళాడు.

హరహర అంటూ నెత్తికొట్టుకున్నాడు. తను పెంచిన కూరమొక్కల్ని, పూలమొక్కల్నీ, కొత్తిమీరనీ నాశనం చెయ్యడం పూర్తిచేసింది టైగర్.

ఆలోచన మెరిసి కిటికీలోంచి లోపలికి చూశాడు. తన భార్య వీధి తలుపు చిల్లులోంచి బయటికి చూస్తోంది తనకోసం కాబోలు!

ఇపుడు వెనక్కొచ్చి పెరట్లో జరిగిన ఘోరం చూస్తే తనకి పుట్టగతులుండవు - పై ప్రాణాలు పైన పోయాయి. గబుక్కున టైగరు గొలుసు పటుకుని బరబర ఈడ్చుకుంటూ రోడ్డునపడి నడక సాగించాడు.

సంతరోడ్డు దాటి కాలవగట్టు చేరేసరికి పొరుగూరినించి వచ్చే నావ రేవు చేరింది. పక్క ఊరిలో ఉంటున్న దీక్షితులి దూరపు చుట్టం గున్నయ్య నావ దిగాడు, సంచీ, ఓ కూరల బుట్టా పట్టుకుని—

"ఓహో భావగారు! ఏవిషి ఏవిషీ. ఆడబోయిన తీర్థం ఎదురయింది వెదకబోయిన తీగ కాలికి తగిలింది షికారుగా వచ్చారు కామోసు. అయినా యిదేమిటండీ - కుక్కని వెంటబెట్టుకు తిరుగుతున్నారు! అక్కగారు కులాసేనా?" అంటూ లకు చదివాడు.

దీక్షితులు జవాబివ్వలేదు. ఆ బిక్కమొహంలో చలనంలేదు.

గున్నయ్య విస్తుబోయాడు.

"ఏవిషండీ బావగారు! మాట్లాడరు. అంతా క్షేమమేనా?" అన్నాడు కంగారుగా.

"ఆఁ! క్షేమమే" అన్నాడు దీక్షితులు నీరసంగా.

"మరయితే నే ఒచ్చిన పని చెబుతా వినండి. ఇహా చల్లకొచ్చి ముంత దాచనేల! మరేవీలేదూ - మా పొరుగింటి శాస్తుర్లుతో తగాయిదా ముదిరింది పెరటిగోడ విషయమై. దావాపడేశాను. రేపు కోరుటులో హాజరు కమ్మన్నారు. తమరి అనుమతి లేకుండా సాక్షిగా వేశాను. మరోలా అనుకోకండా...అయినా ఇంటికి దయ చెయ్యండి వివరాలు చెబుతాను. అక్కగారి కిష్టమని మాంఛి నవనవలాడే వంకాయలూ అవీకూడా తెచ్చాను."

దీక్షితులు కొంచెం కంగారు పడ్డాడు "కాదులే గున్నయ్యా. ఇంటికి వద్దు. ఆవిడ

విశ్వరూపం ఎత్తివుంది. ఈ వళాన నేను వచ్చేస్తా. తిరుగునావకి పోదాం" అన్నాడు.

గున్నయ్య బ్రహ్మానంద పడిపోయాడు "భావగారి శేవిదయ ఏవిదయ! అల్లాగే కానీండి నేను అనుక్కున్నాస్మండీ! తమరు నా మాట కాదనరని...ఆఁ...తిరుగునావ మధ్యాహ్నం రెండుఘంటలకి బయలుదేరుతుంది...అంతవరకూ..." అంటూ నసిగాడు.

"ఏం లేదు. అలా షంత వేపు పోయి నాలుగు పళ్ళు ఫలాలు తిని మళ్ళావచ్చి ఇక్కడే పడుందాం...అన్నట్టు గున్నయా. ఈ కుక్క ఉంది చూశావూ - దీన్ని ఓ మిత్రుడు అప్పగించి తిరుప తెళ్లాడు అతను వచ్చేవరకూ. అతను వచ్చేవరకూ దీన్ని కంట్లో గుడ్డులా కాపాడాల్సిన బాధ్యత నామీద వుంది. మరి - నేను నీతోవస్తే దీన్ని వెంటబెట్టుకెళ్ళాలి మనం"

"ఎంతమా ఒంతమాట! అవశ్యం అలాగే చేదాం. మరోటి బావగారూ - తమరి శ్రమ ఊరికే ఉంచుకోను - ఇదుగో - ఇది చిల్లర-ఖర్చులకి ఉంచండి - అందాకా..." అన్నాడు గున్నయ్య రొంటినుంచి రెండు పదులు తీసిస్తూ.

రెండుగంటలకి నావవాడి కాళ్ళావేళ్ళా ప్రాధేయపడి కుక్కా, దీక్షితులూ, గున్నయ్య నావఎక్కారు. కబుర్లమీద దీక్షితులు "అసలు ఎందుకయ్యా మీకూ మీకూ పోట్లాట?" అన్నాడు.

"ఆఁ బావుంది. అది లేపోతే మా గొప్పేముంది" అన్నాడు గున్నయ్య నవ్వుతూ.

సరే సాయంకాలానికి గున్నయ్యఊరు చేరారు. కుక్కకి జాగ్రత్తగా నీళ్ళుపోసి పాలూ అన్నం పెట్టి బుజ్జగించి బబ్బోబెట్టాడు దీక్షితులు.

ఆరాత్రి టైగర్ పెట్టిన పోరుకి దీక్షితులుపడిన యాతన ఇద్దరికే తెలుసు. ఒకడు దీక్షితులు - రెండోవాడు పరమాత్ముడూనూ.

ఆఊళ్లో కుక్కలన్నీ ఆరాత్రి దీక్షితులు మంచందగ్గర జాగారం చేశాయి; టైగర్ ఆగమనంపట్ల నిరసన ప్రకటిస్తూ. చామాలమ్మ జాతరకూడా అంత సందడిగా ఉండి ఉండదు. ఏకుక్క ఏక్షణాన మీద పడి కరుస్తుందో అని దీక్షితులు ప్రాణా లుగ్గబట్టుకూచున్నాడు.

చాలీచాలని జీతంతో యాతనపడే గుమాస్తాపాలిట ఒకటో తారీఖు వచ్చినంత ఆలశ్యంగా తెల్లవారింది దీక్షితులికి. స్నానం సంధ్య కానిచ్చుకుందికి కాలవకి వెళ్లాడు దీక్షితులు. టైగర్ ని వీధిఅరుగుమీద స్థంభానికి కట్టి మరీ వెళ్ళాడు. కానీ తిరిగి వచ్చేసరికి టైగర్ అక్కడ లేదు. ఉట్టి గొలుసుంది. గుండె గుభేలుమంది.

ఒక్కమాటుగా లోపలకి పరిగెత్తాడు. "టైగర్! గున్నయ్యేదీ! గున్నయ్య టైగర్ ఏడి" అంటూ.

సరాసరి పెరట్లోకెళ్లేసరికి టైగర్ గదమాయించి మొరుగుతోంది పక్కింటి పెరట్లో.

తగాయిదావున్న గోడ కానుకుని వినోదం చూస్తున్నాడు గున్నయ్య. "రండి బావగారు! రండి! త్వరగా" అన్నాడు. దీక్షితులు గోడదగ్గరకువెళ్ళి ఆ వెంపు చూశాడు.

మూడ చక్కటి దృశ్యం గోచరమైంది పక్కపెరట్లో.

పొరుగింటి శాస్త్రుల్లగారికీ, టైగర్ కీ అత్యున్నతస్థాయిలో తీవ్రతమ సంఘర్షణ జరుగుతోంది.

సంధ్యావందనం ముగించుకుని, నీళ్ళు తులసికోటలోపోసి లోపలకి వెళ్ళబోతున్నారు శాస్త్రుల్లగారు. టైగర్ చివరి విషయంలో శాస్త్రిలుగారితో ఏకీభవించలేకపోయింది - ఆయన దారికడ్డుగా కూర్చుంది.

గావంచాకట్టుకుని, చేతిలో పంచపాత్ర పట్టుకుని ధుమధుమలాడిపోతున్నారు ఆయన. టైగర్ జోరుగా మొరుగుతోంది.

గోడవతల, తన శత్రువు గున్నయ్యా, టైగర్ యజమాని దీక్షితులూ నించుని తనని చూడటం గమనించిన శాస్త్రుల్లు గంగవెర్రులెత్తి పోయాడు. టైగర్ని దుమ్మెత్తిపోశాడు.

"ఛీ - ఛీ! పధవకుక్కా - అడ్డులే... డొక్క వాలికలు చేసేస్తా నేమనుకుంటున్నావో ఏవిటో - భడవా...ఎవడో వెధవ ఉసికొల్పితే, వాడి ఉచ్చిష్టం కతికి, నామీద పడతావూ...వాడికి బుద్ధిలేకపోతే నీకన్నా వుండద్దూ...లేవ్వేం ... ఇదుగో చెబుతున్నా - కోపంవస్తే నేను మనిషిని గాను ముప్పు తిప్పలా పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించేస్తా కబడ్దార్—మరి చూస్కోనా తడాఖా" అంటూ.

టైగర్ ఒక్కక్షణం, వేదాంతిలా ముఖం పెట్టి తల పక్కకి వంచి శాస్త్రిల్ని చూసింది, మొరగడం ఆపి. వెంటనే విజృంభించింది మళ్ళీ. మొరుగుతూ ఒక్కడుగు ముందుకు వేసేసరికి శాస్త్రి కంగారు పడిపోయాడు. "ఆఁయ్! ఆఁయ్! వెధవా-అట్టే ఆగు - అడుగు ముందరికి వేశావా ఛంపేస్తా —ఈ చెంబుతో కొడతా -" అన్నాడు.

"పిన్నిగారూ — ఒఖ్ఖ నిప్పర వ్వాడతారూ?" అంటూ వచ్చిన పక్కింటి పూర్వసువాసిని రాజమ్మ కొయ్యబారిపోయింది - శాస్త్రి మాటలు వినగానే.

ఆవిడ మొహం చెక్కుతీసిన కందగడ్డలా అయిపోయింది. "ఔరా ఔరా ఎంత మాటన్నావూ!" అంటూ విజృంభించింది.

గంభీరమైన ఆ గొంతు వినగానే టైగర్ బెదరిపోయి శాస్త్రివైపు రెండడుగులేసింది.

టైగర్ కరవడాని కొస్తోందన్న దురభిప్రాయంతో శాస్త్రి 'హూఁ' అని గర్జించాడు.

"నీకేం పోగాలం వచ్చిందయ్యా. చెట్టంత మొగాడివి. నామీద అలా విరుచుకు పడిపోతావ్ - ఛీ!" అంటూ తిరిగిపోయిందావిడ.

ఈలోగానే శాస్త్రి "హూఁ!" అని ఇంకోమాటు గర్జించాడు. టైగర్ శాస్త్రిని పూర్తిగా అపార్థం చేసుకుంది. పైగా వెనకనించి రాజమ్మగారు 'ఛీ' అంది. పౌరుషంతో ముందుకు లంఘించింది టైగర్.

శాస్త్రి పంచపాత్ర పారవేశాడు. బాబు మంటూ పిట్టగోడ ఎక్కి ఊడిన గోచీ లెక్కచేయకుండా అవతల రోడ్డుమీదకి దూకి పరుగు లంకించుకున్నాడు.

మురిడేలు, కమ్మలూ తగిలించుకుని, నల్లకోటు వేసుకుని, వెండిపొన్ను కర్ర పట్టుకుని, చెమికీచెడావులు తొడిగి, విలాసంగా కులుకుతూ, హాయలుతో, చిరునవ్వుతో మీసాలు మెలేసుకుంటూ, నీళ్లు పట్టేకడుతున్న సాతాని పిల్లవంక తళుకులు విసురుతూ రీవిగా నడుస్తూ వస్తున్న నాయుడ్ని సరాసరి ఢీకొన్నాడు శాస్త్రి - ఇద్దరూ రోడ్డుమీద పడ్డారు.

నాయుడు తటాలున లేచిపోయాడు. శాస్త్రిని తిట్టడానికూడా టైము లేదు. దుమ్ము దులుపుకుని, సాతానిపిల్లని మాలీసు చెయ్యడానికి తిరిగి రీవితో నడక సాగించాడు. అయిదారడుగులు వేసేలోగా, అప్పుడే గోడ దాటిన టైగర్ నాయుడి నల్లకోటు చూసి ముచ్చటపడి, అతనిమీదకి లంఘించింది. నాయుడు బెంబేలెత్తిపోయాడు. దెబ్బతో, పొన్నుకర్రా రీవీ వగయిరా వదిలేసి కాలికి బుద్ధిచెప్పి సరాసరి చౌదరిగారి పెద్దరుగెక్కిపోయాడు. ఆకంగారులో అతడు అరుగుమీదఉండుకున్న అరటిపండుతొక్కని చూసుకోకపోడం వల్ల దానిమీద కాలువేసినవాడై, ఆ సమయానికి తరుముతూ అరుగుకిందకి వచ్చివున్న టైగర్మీదే పడ్డాడు. టైగర్ కంయ్యోమంటూ నాయుడిమీద మోజు తగ్గిపోయి, అప్పటికి లేచి పరిగెత్తుతున్న శాస్త్రిని వెంబడించింది. త్రుటిలో శాస్త్రి మీద పడి పిక్కమీద తేలిగ్గా కాటేసింది

శాస్త్రి లబోదిబో మన్నాడు రక్తం చూసుకుని.

ఈలోగా దీక్షితులు పరిగెత్తుకువచ్చి, టైగర్ని పట్టుకుని దాని మెడకి గొలుసుకట్టి

రజకులు; రమణులు

ఫొటో: జి. ఎన్. భూషన్ (మద్రాసు)

★ కృతజ్ఞత ★

గబగబా కొంప జేరాడు. సున్నయ్యకి కొటు విషయం తెలీగానే సుండె గుభేలుమంది.

"ఏమయ్యా! దీక్షితులూ - కుక్కని మనమే ఉసికొలిపామనీ శాస్త్రి మనమీద క్రిమినల్ దావా పడెయ్యడుగదా!" అన్నాడు.

"ఏం ఖర్మమో ఏమిటోనయ్యా. నా ప్రాణాని కొచ్చిందంతా. నాకు పిచ్చెత్తుతోంది" అన్నాడు దీక్షితులు.

టైగర్ పక్కగదిలో మొరిగింది ఇద్దరూ ఒక్కమాటు పరిగెత్తారు. సున్నయ్య పట్నంనించి తెచ్చుకున్న పట్టు తలగడాతో హోరాహోరి పోట్లాడి, ఆ దిండుని తునకలుచేసి అప్పుడే విజయగర్జన చేస్తోంది టైగర్.

"దవ్వ బిళ్ళల్లాంటి ఆరుకరుకు రూపాయిలు పోసి తెచ్చిన పట్టుతలగడా నాశనం అయిపోవడం చూడగానే సున్నయ్య వీరావేశం ఎత్తిపోయాడు.

"నీ కుక్క నాశనం అయిపోనూ! నీ పిండం పిల్లులుతినా! నాకర్మం కాలి నిన్నెందుకు తెచ్చుకున్నానయ్యా పాష్యానికీ! డబ్బిచ్చి తద్దినం తెచ్చుకున్నట్టూ... నాదీ వెధవబుద్ధి. హుఁ!" అంటూ నెత్తి కొట్టుకున్నాడు సున్నయ్య. అక్కడితో ఆగలేక టైగర్ మీద కురికాడు; "వెధవ కుక్కా. నా దిండు నీ ఎదాన పెట్టుకుంటావా" అంటూ.

సంప్రదాయం దృష్ట్యా ఏదో మాట వరసకి కొంచెం మొరిగి సున్నయ్య పిక్క పట్టుకుంది టైగర్. దీక్షితులు తాత్కాలిక స్వంతదారుని ధీమాతో రంగభూమి కురికాడు. "టైగర్! దా! దా!" అంటూనే దాన్ని పీక పట్టుకోబోయి తొందర్లో తోక పట్టుకున్నాడు.

వెంటనే టైగర్ తన వంతుగా, దీక్షితులి, చెయ్యటుకుంది.

సద్బ్రాహ్మణు లిద్దరూ పెంకు లెగిరిపోయేట్టు గావుకేకలు పెట్టారు. సున్నయ్యభార్య వంటింటిలోంచి పరిగెట్టుకొచ్చింది పోపుగరిటితో సహా.

"హయ్యో! నే నేం చేతునమ్మా-నా మొగుణ్ణి మాయదారి కుక్క కరిచిందర్రోయ్! హయ్యో దేవుడోయ్" అంటూ అందుకుంది.

టైగర్ తెంబేలెత్తిపోయింది. ఆవిడమీద కొచ్చింది. తక్షణం ఆవిడ జాగర్త పడి, ఎర్రగా కాలి, మరుగుతూన్న నూనెతో వున్న ఆయొక్క పోపుగరిటితో టైగర్ పొట్టమీద కొట్టింది.

టైగర్ హృదయ విదారకంగా ఒక్క కేక పెట్టి వీధివైపు పరిగెత్తింది - "ఓ యజమానీ! నువ్వు నన్ను విడలబట్టేగదా - నేను ఇన్ని హింసలపాలయ్యాను!" అని.

కుక్క కరచిన నెప్పికన్నా, ఈ అరుపు విని, టైగర్ బాధ ఊహించుకున్నాడు దీక్షితులు. ఇది తెలిస్తే తన మిత్రుడు సింగారం పడేబాధ, తలపుకి తెచ్చుకునేసరికి దీక్షితులికి కడుపు తరుక్కుపోయింది.

"టైగర్! నేనుండగా నీకు భయంలేదు. తొందరపడకు - ఆగు - నే రక్షిస్తా" అంటూ అతను వీధిలోకి పరిగెత్తాడు.

వీధిలో ఇంటిముందు పాతికమంది

పరమపావని గౌతమి   ఫొటో: జి ఎన్. భూషణ్ (మద్రాసు)

క్రలూ కత్తులూ పట్టుకుని కదం తొక్కుస్తున్నారు.

నల్లకోటు నాయుడూ, అంగోస్త్రంతో శాస్త్రులూ శివమెత్తి ఆడిపోతున్నారు. గున్నయ్య పొరుగూరినించీ దెయ్యాలమారి గాణ్ణి తెచ్చి, వాడి కుక్క చేత తన శత్రువుల్ని కరిపించేస్తున్నాడన్న వార్త ఊళ్ళో అప్పుడే పాక్కిపోయినందువల్ల రకరకాల పార్టీలవాళ్ళు, నాయుడి కమతగాళ్ళూ, శాస్త్రి ముటపక్కాలూ సందు దొరికితే సరదాకి కొట్టేవాళ్ళూ, రకరకాల జనాభా, ఒకకనిస్టేబ్లూ తయారయ్యారు.

గంగవెర్రులెత్తిపోయిన టైగర్, జనం మీద పడింది. అందినకాడికి తలో ఇంజెక్షనూ ఇచ్చింది.

దీక్షితులు ఆ గగ్గోలులో, తొక్కిడిలో టైగర్‌ని పట్టుకుందికి ప్రయత్నించాడె కానీ వల్లకాలేదు.

ఐదునిమిషాల్లో జనం నిలదొక్కుకుని చిన్న వలయంగా ఏర్పడ్డారు.

మరణించిన టైగర్ మధ్య పడి ఉంది.

చితకపాడి చేశారు దాన్ని. 'పిచ్చి కుక్క'ని చంపినందుకు జనం 'హమ్మయ్యా' అనుకున్నారు.

పారిపోయి దూరంనించి చూసిన దీక్షితులు రెండు కన్నీటి బొట్లు విడిచాడు - మిత్రుడు సింగారాన్ని తలచుకొని.

ఈడిగాడు వచ్చి కుక్కని ఈడ్చుకు పోయాడు.

దీక్షితులు బరువెక్కిన హృదయంతో పడవలరేవు చేరి నావ ఎక్కాడు. గున్నయ్య పరుగు పరుగున ఒగరుస్తూ వచ్చి, బయలుదేరిన నావని ఆపి, చెడామడా తిట్టాడు దీక్షితుల్ని. "నీమూలాన నా కోర్టుదావా తగలడింది. శనివెధవా. దయచెయ్యి - నాకు చేసింది చాలుకానీ నా డబ్బు నా కిలా తగలెయ్!" అంటూ దీక్షితులు రొండిన ఉన్న పందొమ్మిది రూపాయల ఆరణాలనీ ఊడలాక్కుని నావ దిగాడు.

"అన్నట్టు నా గడియారం! నా గడియారం గున్నయ్యా!" అన్నాడు దీక్షితులు.

"నీ గడియారం రోడ్డుమీద పడి జనం కాళ్ళ కిందపడి చితికిపోయింది. ఈడిగాడు పట్టుకుపోయాడు. వెళ్ళి తెచ్చుకో" అంటూ వెళ్ళిపోయాడు గున్నయ్య.

కుక్కనీ, గడియారాన్నీ, మంచి పేరునీ, స్నేహాన్నీ పోగొట్టుకున్నందుకు ఏకధారగా ఏడ్చాడు దీక్షితులు.

సాయంత్రానికి ఇల్లు చేరాడు.

మొగుడి వాటం, తీరూ చూసి అప్పటికే బెంగటిల్లిపోయిన అతని భార్య భోరున ఏడ్చి ఉపచర్య చేసి, దాహం ఇచ్చి పడుకోబెట్టి, విసురుతూ చెడామడా తిట్టింది - తనని యిలా రాసి రంపాన్న పెడుతున్నందుకు.

బెదిరిపోయిన దీక్షితులికి దీపాలవేళకల్లా అంపకంపాలతో జ్వరం వచ్చేసింది. ఘనవైద్యుడు దేవరగారు వచ్చి, చేదుమందు పోసి చెడామడా చీవాట్లు పెట్టిపోయాడు. బంగారంవంటి బ్రాహ్మడికి ఊరకుక్కల సావాసం బెడిసికొట్టిందన్నారు ఇరుగూ పొరుగూ. దీక్షితులి భార్య పొరిగింటి బామ్మగారి చేత దిష్టి తీయించి చారెడు ఉప్పూ, గుప్పెడు మిరపకాయలూ, కణకణలాడే నిప్పుల్లో పోయించి ఊహాశత్రువుల్ని దుమ్మెత్తిపోసింది.

ఆ రాత్రి దీక్షితులికి పీడకలలొచ్చాయి. టైగరూ, గున్నయ్యా, నాయుడూ, సింగారం, అందరూ కనపడ్డారు. టైగరు తనమీద చాడీలు చెప్తోంది సింగారంతో. చీటికీ మాటికీ ఉలికులికిపడి కలవరించాడు దీక్షి

★ కృతజ్ఞత ★

తులు. తెలివితెచ్చుకుని భోరున ఏడిచాడు, తన అశక్తతకి. ఆ పట్టుపట్టు ఐదుపూటలు కటికలంకణం చేశాడు. మూడో నాడు ఉదయం లేచికూచుని నాలుగు చారూ మెతుకులు ఎంగిలిపడ్డాడు.

"జౌనే అమ్మి - నిన్నా మొన్నా నాకోసం ఎవరేనా ఒచ్చారటే" అన్నాడు నీసరంగా.

"ఏం? కచ్చేరీ కెళ్లాలా. దయచెయ్యండి. ఈబోడి కచేరీతే నా కొంపకి తిప్పలు తెచ్చాయి. వాడి ఆవునికూడా తోలాడు నా కొంపకి. దాన్నికూడా తీసుకపొండి. ఇంతోటిపాడికీ నేనేం మొహం వాచ లేదు."అం దావిడ.

"దీచ్చితులుగోరూ! సింగారంగో రొచ్చేసినారండి. తవర్నంటనే టైగ ర్నెట్టుకుని రమ్మన్నారండి. పెసాదం అదీ ఎడతారంట" అంటూ లోపలి కొచ్చే శాడు సింగారం నవుకరు.

గుండె గుభేలుమంది దీక్షితులికి.

"దయచెయ్యండి. దూత సిద్ధమయ్యాడు" అంటూ గసురుకుంది దీక్షితులి అర్ధాంగి.

ఒక్క క్షణం ఆలోచించాడు దీక్షితులు. "సరే వెళ్తున్నా. ఒరేయ్-పెరట్లో ఆవుంది తోలుకుపోరా" అంటూ అంగోస్త్రం భుజాన వేసుకుని బయల్దేరాడు.

ఆవిడగారు కొయ్యబారిపోయారు.

సింగారంగారి చావిడి సందడిగా ఉంది. వాళ్ళూ వీళ్ళూ, మునసబూ, కరణంగారి తమ్ముడూ, నాలుగైదుగురు బ్రాహ్మలూ, ఇతరత్రా కొందరూ, తిరపతిముచ్చటలు విని ప్రసాదాలూ అవీ పుచ్చుకొంటున్నారు. గుమ్మంలో నీరసంగా, నిర్జీవంగా జంకుతూ, నించున్న దీక్షితుల్ని చూడగానే సింగారం చెంగున గంతేశాడు.

"టైగ రేది దీక్షితులూ?......దాదా - అలా పాలిపోయావేం. వంట్లో ఖులాసా? టైగర్ బావుందా - ఏదీ—" అంటూ శర వేగంతో ప్రశ్నలు వేశాడు.

దీక్షితులు నివ్వెరబోయాడు. మనసు కలుక్కుమంది. శవమల్లె వున్న తన సంగతి అడక్కుండా ముందు టైగర్ సంగతడిగాడు సింగారం. ఇదా వీడి ప్రేమ అనుకున్నాడు. ఈలోగా సింగారం తాండవమాడేస్తున్నాడు టైగరు భజనతో.

జనం అందరూ మాటలు మానేసి గుడ్లప్పచెప్పి ఈ దృశ్యం చూస్తున్నారు.

గుండె దిట్టం చేస్కుని చావుకబురు చల్లగా చెప్పేశాడు దీక్షితులు. "సింగారం-కొప్పడకు - టైగర్ మరణించింది. నాకు చావు తప్పి కను లొట్టబోయింది. నన్ను కూడా కరిచింది."

సింగారం ఇంకేం వినలేదు.

గొల్లు మన్నాడు. భొయ్యి మన్నాడు. బారు మన్నాడు. భోరు మన్నాడు. ఒక్క నిమిషం ఊరుకున్నాడు. అంతా నిశ్శబ్దం.

తిరిగి ఒక్కమాటుగా మహోకసితో అసహ్యంగా అడిగాడు.

"నా ఆవేదీ? దాన్నికూడా చంపావా?"

"లేదు. ఇపుడే మీ నౌకరుకి అప్పచెప్పాను."

"నా గడియారం ఏదీ?"

"లేదు. జనం టైగర్ని కొడుతూఉంటే నేను కాపాడబోయి కిందపడ్డాను. ఆ గోలలో కిందపడి జనం కాళ్ళకిందపడి చితికిపోయింది.

"సద్బ్రాహ్మడివనీ, సజ్జనుడవనీ, సన్మిత్రుడవనీ నిన్ను నమ్మి టైగర్ని అప్పచెప్పాను దానికి ముడుపుగా వందరూపాయల గడియారం ఇచ్చా. ఆవుని ఇచ్చా. దాని పాడి తాగి, గడియారం అమ్ముకుని, ఇన్నేళ్ళగా నా సాయంపొంది, నువ్వు నాకు చేసిన ఉపకారం ఏవిటయ్యా అంటే - నాకుక్కని చంపించడం. కృతఘ్నత అంటే నీదేనయ్యా! వినండయ్యా పెద్ద మనుషులూ - పాలిచ్చిన ఎదురొమ్ము గుద్దిన వీరుడిగాథ - సరేలే దీక్షితులూ - నీకు నీతి లేదుగానీ నాకు ఉంది. నువ్వెళ్లు. ఇంకెపుడూ నా మొహం చూడవద్దు. నా గుమ్మం తొక్కకు. నీకూ నాకూ టైగర్తోనే ఋణం తీరిపోయింది. దయచెయ్. నీకూ నీ పెద్దలకీ ఓ నమస్కారం." అన్నాడు సింగారం.

దీక్షితులు కొయ్యబారిపోయాడు. నోట మాట రాలేదు. తల తిరిగిపోయింది. జనంలోంచి నిట్టూర్పులూ, హాహాకారాలు, ఛీఛీలు వినబడ్డాయి. ఇంక తనేం చెప్పినా లాభం లేదు.

ఇక్కడా అక్కడా కూడా పుణ్యాని కెళ్ళితే పాపం ఎదురైంది. అతనికి మనస్సు విరిగిపోయింది. ఆత్మవిశ్వాసం, పరవిశ్వాసం నశించాయి. హృదయం శతభ్రదాల్లయిపోయింది.

తల వంచుకుని ఇంటికి నడిచి వెళ్ళిపోయాడు. అప్పుడేకాదు - ఇప్పుడూ - ఎప్పుడూ - అంతే-అతను మళ్ళా ఎన్నడూ తలఎత్తి నడవలేదు.

కృతజ్ఞత పొందవలసిన తనని, సింగారం, అతనితో బాటు లోకం, కృతఘ్నుడంది. అంచేత అబ్బాయ్ - అది అంతే. లోకం అంతే.

నీతి చెబుతా విను. ఈ భూప్రపంచంలో ఎదటివాడిలో కృతజ్ఞతకోసం ఆశించేకన్న ఆంధ్ర రాజకీయనాయకుల్లో ఐకమత్యానికి ఆశించు. ఆంధ్రుల్లో కార్యశూరత్వాన్ని ఆశించు.

నువ్వు సఫలీకృతమనోరథు డవడానికి అవకాశాలు లేకపోలేదని నేను అనబోటం లేదు. ★

టెలిఫోన్ మోగింది,

"హల్లో!"

"హల్లో!"

"రావుగారా!"

"అవునండీ"

"రావుగారేనా?"

"అవునండీ"

"రావుగారి కంఠంలా లేదే!"

"రావు నేనండి! చెప్పండి!"

"నేనూ మూర్తిని లెండి."

"ఆఁ! ఏమండీ?"

"మరేం లేదు - నాకు అర్జంటుగా ఐదురూపాయలు అప్పు కావాలి"

"సరేలేండి - రావుగారువస్తే చెప్పుతాలెండి.!"

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదనిలయం"

పెరిదేపి-నెల్లూరు జిల్లా.